# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ గురువారం 26 సెప్టెంబర్ 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 77

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





**కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాల్సిందే**



## ప్రమాణాలు లేని కాలేజీల మూసివేతకు

# వెనకాడం



- స్కిల్ లేకుండా డిగ్రీ పట్టాలతో రోడ్డెక్కుతున్న విద్యార్థులు
- నాణ్యమైన విద్యను అందించడంలో కాలేజీలు విఫలం
- గంజాయికి బానిసలుగా..పెడ్లర్స్‌గా మారుతున్న యువత
- ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం కృషి
- బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్

ఎలాంటి కోర్సులు చదవాలి ఏ విభాగంలో స్కిల్ డెవలప్‌మెంట్ చేయాలో కూడా పరిశ్రమలతో చర్చిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను గుర్తించి అన్ని శాఖల్లో భర్తీ పక్రియ చేపట్టామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.

## నా కాలేజీలు కాంగ్రెస్ హయాంలో

# కట్టినవే

**యాదాద్రి భువనగిరి:** తెలంగాణలో హైడ్రా కారణంగా ప్రజలు ఎవరూ ప్రశాంతంగా నిద్రపోవడం లేదన్నారు మాజీ మంత్రి మల్లారెడ్డి. కాంగ్రెస్ అంటేనే గ్రూపు రాజకీయాలు. ఒక్కొక్కరూ ఒక్కో గ్రూపు తయారు చేశారని ఎద్దేవా చేశారు. అలాగే, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారుమాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి బుధవారం యాదగిరిగుట్ట వద్ద మీడియాతో మాట్లాడుతూ..'హైడ్రా ప్రజలను హైరానా చేస్తోంది. ప్రజల దృష్టిని మరల్చడానికే హైడ్రా పనిచేస్తోంది. ఇళ్లను కూలగొట్టి ప్రజలను రోడ్లపై పడేయాల్సిన అవసరం ఏం వచ్చింది?. యుద్ధం చేసినట్టుగా ఇళ్లను కూల్చివేస్తున్నారు. హైడ్రా కారణంగా ప్రజలు ఎవరూ ప్రశాంతంగా నిద్రపోవడం లేదు. అందరి ఇళ్లకు నోటీసులు ఇచ్చినట్టే నాకు కూడా నోటీసులు ఇచ్చారు. నేను కట్టిన



కాలేజీలు అన్నీ కాంగ్రెస్ హయాంలో నిర్మించినవే.కేసీఆర్, కేటీఆర్‌ను తిట్టడమే హస్తం పార్టీ నేతలు పనిగా పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నేను సవాల్ చేస్తున్నా. కేసీఆర్ పాలనలో పండించిన పంట కంటే ఎక్కువ పంట పండిస్తే కాంగ్రెస్ వాళ్లు పాలాభిషేకం చేస్తా. రేవంత్ సర్కార్ పాలనలో రైతుభరోసా లేదు. రుణమాఫీ పూర్తిగా కాలేదు. మంత్రుల మధ్య కూడా సఖ్యత సరిగాలేదు. ఒక్కొక్కరూ ఒక్కో గ్రూపు తయారు చేశారు. కాంగ్రెస్ అంటేనే గ్రూపు రాజకీయాలు. కాంగ్రెస్ నేతలు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి'.

## మూసీ సుందరీకరణ పేరుతో

# కుంభకోణం

- రూ.లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టే అవసరం ఉందా
- శుద్ధి ప్లాంట్లను నిర్లక్ష్యం చేయడంలో ఆంతర్యం
- ఫతేనగర్ మురుగుశుద్ధి ప్లాంట్‌ను సందర్శించిన కెటిఆర్



# ఢిల్లీ సిఎం అతిశీకి జడ్ కేటగిరి భద్రత

## కేంద్రహోంశాఖ ఆదేశాల మేరకు నిర్ణయం



**న్యూఢిల్లీ:** ఇటీవల ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆతిశీకి ఢిల్లీ పోలీసులు జెడ్ కేటగిరీ భద్రత కల్పించారు. ఆమె కాన్వాయ్‌లో పైలట్‌తో సహా పోలీసు సిబ్బందితో భద్రత కల్పించినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ప్రోటోకాల్ ప్రకారం.. కేంద్రహోంశాఖ ఆదేశాల మేరకు ఢిల్లీ సీఎం జెడ్ కేటగిరీ సెక్యూరిటీ వర్తిస్తుంది. దీంతో ఆతిశీకి రక్షణగా ఢిల్లీ పోలీసులు 22 మందిని షిఫ్టుల వారీగా మోహరించారు. జెడ్ కేటగిరీ భద్రతలో పీఎస్‌వోలు, ఎస్కార్ట్స్, సాయుధ గార్డులు ఉంటారు. అయితే, ఎప్పటికప్పుడు ముప్పును అంచనా వేసి కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు కేంద్ర సంస్థలు ఆమె భద్రతను సమీక్షించే అవకాశం ఉంటుందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఇదిలావుంటే ఢిల్లీలో అసంఘటిత రంగంలోని కార్మికుల కనీస వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 1 నుంచి కొత్త రేట్లు అమలులోకి వస్తాయని సీఎం ఆతిశీ వెల్లడించారు. తాజా నిర్ణయంతో నైపుణ్యం లేని కార్మికులకు కనీస వేతనం రూ.18,066, మధ్యస్తంగా నైపుణ్యం కలిగిన వారికి రూ.19,929, నైపుణ్యం కలిగినవారికి రూ.21,917కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. సామాన్య ప్రజలకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించేందుకు అవసరమైన ప్రతి చర్యనూ ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు.

## తిరుపతి లడ్డూ కల్తీ వెనక

# బిజెపి కుట్ర




**హైదరాబాద్:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి ఘటనపై ప్రజలంతా అనుమానాలు వ్యక్తం చేస్తుండగా మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి అందుకు భిన్నంగా స్పందించారు. తిరుమల లడ్డు వివాదం వెనక బీజేపీ కుట్ర ఉందంటూ అనుమానం వ్యక్తం చేశారు. తిరుపతి లడ్డు కల్తీ అయిందన్న వివాదంలో వాస్తవాలు ఏమిటి, జరిగింది ఏంటి అన్న విషయాలు మాత్రమే చర్చిస్తే భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉంటాయన్నారు. ఇక్కడ జరిగిన అంశాలకంటే రాజకీయ లబ్ది, మతపరమైన అంశాల చర్చ ఎక్కువగా జరిగి వాస్తవాలు మరుగున పడి పోతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలను వెంటనే బయటపెట్టి తిరిగి కల్తీలేని లడ్డులను భక్తులకు అందించి అలాంటి దోషాలు తిరిగి జగరకుండా పకడ్బందీగా చర్యలు తీసుకొని భక్తులకు భరోసా కల్పించాలని సూచించారు. కానీ అలా కాకుండా చంద్రబాబు దీన్ని రాజకీయం చేయడం, మత ప్రస్తావన తేవడం, జగన్ పేరు ప్రస్తావన చేయటంతో వ్యక్తిగతంగా తనకు కొన్ని అనుమానాలు వస్తున్నాయని.. బీజేపీ ఏమైనా చంద్రబాబుతో మతపరమైన రాజకీయాలకు తెరతీస్తుందా అనేది తన అనుమానం అంటూ బయటపెట్టారు. ఎందుకంటే బీజేపీ ఎజెండానే ఎప్పుడు ప్రజా సమస్యల చుట్టూ కాకుండా మతపరమైన అంశాల చుట్టూనే ఉంటుంది. ఎమోషనల్‌గా ప్రజలను రెచ్చగొట్టి రాజకీయం చేయడమే బీజేపీ ఎజెండా. పరిస్థితులు చూస్తే ఏపీలో బీజేపీ ఆట మొదలుపెట్టినట్టు అనిపిస్తోందని అంటూ వ్యాఖ్యలు చేశారు.

# ఆపరేషన్ మూసీ

- నిర్వాసితులకు పునరావాసం కల్పనకు ఉత్తర్వులు
- 15 వేల కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు
- వివరాల సేకరణకు కలెక్టర్ల నేతృత్వంలో బృందాలు

**రాజధాని హైదరాబాద్‌లో ఆపరేషన్ మూసీ మొదలైంది. ఈ నదీ పరీవాహకంలో ఆక్రమణల తొలగింపు తీరు మారుతోంది. ఒకట్రెండు రోజులు సమయమిచ్చి ఆక్రమణదారులను బలవంతంగా తరలించి, కూల్చివేతలను చేపట్టే ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం ఫుల్‌స్టాప్ పెట్టబోతోంది.**



హైదరాబాద్:రాజధాని హైదరాబాద్‌లో ఆపరేషన్ మూసీ మొదలైంది. ఈ నదీ పరీవాహకంలో ఆక్రమణల తొలగింపు తీరు మారుతోంది. ఒకట్రెండు రోజులు సమయమిచ్చి ఆక్రమణదారులను బలవంతంగా తరలించి, కూల్చివేతలను చేపట్టే ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం ఫుల్‌స్టాప్ పెట్టబోతోంది. ఆక్రమణదారులను ఒప్పించి, వారి సమ్మతితోనే అక్కడి నుంచి తరలించాకే, ఆక్రమణలను తొలగించాలని నిర్ణయించింది. అందులో భాగంగా నదీగర్భంలో ఇళ్లను నిర్మించుకున్న ఆక్రమణదారుల దగ్గరకు రెవెన్యూ అధికారులు స్వయంగా వెళ్లబోతున్నారు. వారికి అక్కడికక్కడే రెండు పడక గదుల ఇంటి అనుమతిపత్రాలను అందజేయబోతున్నారు. ఆక్రమణదారుల ఇళ్లను ఖాళీ చేయడానికీ తోడ్పాటు ఇవ్వనున్నారు. వారి సామగ్రిని అధికారులే వాహనాల్లో వారికి కేటాయించిన ఇళ్ల వద్దకు తరలించనున్నారు. ఎవరికైనా ఇతరత్రా నష్టం జరిగినా అందుకనుగుణంగా చర్యలు తీసుకోవడానికీ సిద్ధమయ్యారు. మూసీలో చిన్నాపెద్దా కలిపి 15 వేల ఆక్రమణలు ఉన్నాయని అధికారులు గుర్తించారు. ఎవరూ కన్నీరు పెట్టుకోకుండా, ఆందోళనలు చేపట్టకుండా వీటి తొలగింపు ప్రక్రియను సజావుగా సాగేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు యంత్రాంగం కదిలింది. మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులయ్యే మొత్తం 15 వేల కుటుంబాలకు రెండు పడక గదుల ఇళ్లను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. మూడు రోజుల వ్యవధిలో తొలగింపు ప్రక్రియ మొదలవబోతోందని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖల ముఖ్య కార్యదర్శి, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ దానకిశోర్ తెలిపారు. ఇప్పటికే చాలామంది ఆక్రమణదారులు రెండు పడక గదుల ఇంటిని తీసుకోవడానికి అంగీకరించారని ప్రకటించారు. ఆక్రమణల తొలగింపు ప్రక్రియను దశలవారీగా చేపడతారు. మొదటిదశలో నదీగర్భంలో ఉన్న 1,600 ఆక్రమణల తొలగింపు బాధ్యతను హైడ్రాకు అప్పగించబోతున్నారు. రెండోదశలో... ప్రైవేటు స్థలంలో ఇళ్లు నిర్మించుకున్న వారివి తొలగిస్తారు. వారికి నష్టపరిహారం కూడా ఇవ్వబోతున్నారు.

**'క్యూ ఫిల్' యాప్‌లో లబ్ధిదారుల పేర్లు**

నదీగర్భంలోని ఇళ్లను తొలగించే ప్రక్రియపై బుధవారం మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ దానకిశోర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు అనుదీప్ దురిశెట్టి, కె.శశాంకలతో వేర్వేరుగా సమీక్షించారు. ఈ మేరకు రాజేంద్రనగర్, గండిపేట, హిమాయత్‌నగర్ మండలాల్లో రెవెన్యూ, ఇరిగేషన్, హెచ్ఎండీఏ, పోలీసులు, సర్వే అధికారులు పర్యటించారు. రాజేంద్రనగర్‌లో 300, హిమాయత్‌నగర్‌లో 75, గండిపేటలో 32 నిర్మాణాలను పరిశీలించారు. వర్షాలొస్తే ప్రస్తుతం ఇళ్లల్లో ఉంటున్న వారికి ఇబ్బందులు ఉంటాయని, అందుకే రెండు పడక గదుల ఇళ్లు ఇస్తున్నామని అధికారులు వారికి నచ్చజెప్పారు. వారి ఇళ్ల నంబర్లు, విద్యుత్ బిల్లు, జలమండలి కనెక్షన్ల వివరాలతోపాటు ఇంటి యజమాని వయసు, ఆధార్ నంబర్లను 'క్యూ ఫిల్' యాప్‌లో నమోదు చేశారు. రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అత్తాపూర్‌లో పర్యటించారు. ఆమెతోపాటు మూసీ రివర్ డెవలప్‌మెంట్ అథారిటీ సంయుక్త ఎండీ గౌతమి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి, డీసీపీ సీహెచ్ శ్రీనివాస్, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, రాజేంద్రనగర్ మున్సిపల్ కమిషనర్ రవికుమార్, నార్సింగి మున్సిపల్ అధికారులు, రాజేంద్రనగర్ తహసీల్దార్ రాములు వేర్వేరుగా ఆక్రమణల వివరాలను సేకరించారు. ఏళ్ల తరబడి ఉంటున్న ఇళ్లను వదిలేసి ఎక్కడో కొత్త ప్రాంతానికి వెళ్లేందుకు చాలామంది ఇష్టపడకపోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వీరంతా తమ చుట్టుపక్కల ప్రాంతాల్లో చిన్నాచితకా వ్యాపారాలు, ఉపాధి పొందుతుంటారు. వీరిని ఎక్కడో దూరంగా ఉండే కొత్త ప్రాంతానికి తరలిస్తే మళ్లీ అక్కడ వ్యాపారం చేసుకోవడం, ఉపాధి వెతుక్కోవడం కష్టమని నిర్వాసితులు భావించడం సహజమని, అందుకే ఇళ్ల తొలగింపు సందర్భంగా నిరసనలు తప్పకపోవచ్చని అధికారులు భావిస్తున్నారు. అయితే, వారి విషయంలో సానుభూతితోనే వ్యవహరించాలని ప్రభుత్వం ఆదేశించడంతో ఆమేరకు ఏర్పాటు చేస్తున్నారు.

# వరద సమయంలో ఉద్యమస్ఫూర్తితో పనిచేశాం




**విజయవాడ:** వరద సమయంలో అందరం కలిసి ఉద్యమ స్ఫూర్తితో ముందు కెళ్లినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. విజయవాడలో వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'పెద్ద విపత్తు కలిగినప్పుడు అందరం ఒక్కటై పనిచేయగలిగాం. ఒకవైపు వర్షపు నీరు వస్తుంటే.. మరోవైపు బుడమేరు నీరు పోటెత్తింది. అధికార యంత్రాంగంతో పాటు నేను స్వయంగా బురదలో దిగాను. తక్కువ సమయంలో విపత్తు నుంచి బయటపడగలిగాం. విరాళాల కోసం రాష్ట్రప్రజలంతా బ్రహ్మాండంగా స్పందించారు. వరద బాధితులకు సాయం చేద్దామని పిలుపునిస్తే అంతా ముందుకొచ్చారు. సీఎం సహాయనిధికి రూ.400 కోట్లు రావడం ఒక చరిత్ర. నాతో పాటు ఉద్యోగులంతా 11 రోజుల పాటు నిర్విరామంగా పనిచేశారు. వరద నీటిలో బాధితులకు అన్నిరకాల సాయం అందించే ప్రయత్నం చేశాం. బుడమేరుతో పాటు ప్రకాశం బ్యారేజీకి ఈస్థాయిలో వరద ఎప్పుడూ రాలేదు. 11.90 లక్షల క్యూసెక్కుల గరిష్ఠ వరద సామర్థ్యం ఉంటే 11.47 లక్షల క్యూసెక్కుల వరదనీరు వచ్చింది. గత పాలకుల నిర్లక్ష్య వైఖరితో విజయవాడ వరద ముంపునకు కారణమైంది. కలెక్టర్ కార్యాలయంలోనే మకాం వేసి పరిస్థితి పర్యవేక్షించా. మొట్టమొదటిగా సింగ్ నగర్ వెళ్లి పరిస్థితి పరిశీలించి ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడి బోట్లు, హెలికాప్టర్లు తెప్పించాం. పెద్ద సంఖ్యలో ఆహార పొట్లాలు, నీటి బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశాం. సహాయక చర్యల్లో 780 పొ÷-లకెయిన్లు పని చేశాయి. 75 వేల ఇళ్లను, 331 కిలోమీటర్ల మేర రహదారులన్నౖ÷ర్ ఇంజిన్లు శుభ్రపరిచాయి. మొత్తం వర్షాలు, వరదల కారణంగా 47 మంది మృతి చెందారు. ఇప్పటివరకు రూ.400 కోట్ల మేర సీఎం సహాయ నిధికి డబ్బులు వచ్చాయి. చిన్నా పెద్దా అందరూ స్పందించారు. సంఘటితంగా ఉంటే ఎలాంటి విపత్తు అయినా ఎదుర్కొంటాం. రూ.602 కోట్లు ఇప్పటివరకు బాధితులకు విడుదల చేశాం. ఇందులో రూ.400 కోట్లు దాతలు ఇచ్చినవే. మొత్తం నష్టం రూ.6,800 కోట్ల మేర జరిగింది. 16 జిల్లాలు ప్రభావితం అయ్యాయి. మొత్తం 4 లక్షల మందికి ఆర్థిక సాయం

అందించాం. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కిరాణ దుకాణాలు, తోపుడు బండ్లకు సహాయం చేస్తున్నాం. నష్టపోయిన పంటలకు సాయం అందిస్తున్నాం. ఇళ్లు మునిగిన వారికి రూ.25 వేలు చొప్పున, మొదటి అంతస్తులో ఉన్న వారికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం చేశామని చంద్రబాబు తెలిపారు.

## చంద్రబాబు ముందస్తు చర్యలతో ప్రాణనష్టం జరగలేదు

**శ్రీకాకుళం:**విజయవాడ వరదల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన సేవలు, తీసుకున్న చర్యలు అద్భుతంగా పని చేశాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. వరదలకు సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాల వల్లే పెద్దఎత్తున ప్రాణనష్టం తప్పిందన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా దీపావళి రోజు నుంచీ గ్యాస్ కనెక్షన్లు అందిస్తాం'అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అభివృద్ధి పరుగులు పెడుతోందని రామ్మోహన్ నాయుడు అన్నారు. అటు ప్రధాని మోదీ, ఇటు సీఎం చంద్రబాబు ఇద్దరూ కలిసి ఏపీని అభివృద్ధి చేసేందుకు కంకణం కట్టుకున్నట్లు కేంద్ర మంత్రి చెప్పారు. ఇప్పటికే రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్లు, పోలవరం మొదటి దశ పనుల కోసం రూ.12,567కోట్లు కేంద్రం ప్రకటించిందని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్రానికి మూడు పారిశ్రామిక కారిడార్లు సహా ఇతర అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు మోదీ సర్కార్ అండగా ఉన్నట్లు రామ్మోహన్ నాయుడు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ..' శ్రీకాకుళం జిల్లా నుంచి నాకు కేంద్ర మంత్రిగా అవకాశం వచ్చింది. ఈ ఐదేళ్లపాటు జిల్లా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా. జిల్లాలో ఒక పోర్టు, ఎయిర్‌పోర్ట్ నిర్మిస్తా. టెక్కలి మూలపేటలో సంవత్సరంలో పోర్టు పనులు పూర్తి చేస్తాం. నాకు కేంద్ర మంత్రిగా అవకాశం వస్తే.. బాబాయి కింజరాపు అచ్చెన్నాయుడుకి ఏపీ మంత్రిగా అవకాశం వచ్చింది. ఇద్దరం కలిసి జిల్లాని అభివృద్ధి చేస్తాం. శ్రీకాకుళం జిల్లా ప్రజల అభిమానం వల్లే మేము ఈ స్థాయికి వచ్చాం. ప్రతీ నెలా తెల్లవారుజామునే మీ ఇంటికి వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తున్నాం. మాజీ సీఎం ఎన్టీఆర్ ఆనాడు మత్స్యకారులకు అనేక విధాలుగా సహాయం చేశారు. అదే విధంగా సీఎం చంద్రబాబు ముందుకు వచ్చారు. ప్రతీ ఒక్కరినీ ఆయన ఆదుకునేందుకు ముందుంటారు. త వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది. జగన్ హయాంలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా వేయలేదు. ముఖ్యంగా డీఎస్సీ అభ్యర్థులకు గత పాలకులు తీవ్రనష్టం చేకూర్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రోజే 16వేల పోస్టుల భర్తీ చేసేందుకు సీఎం చంద్రబాబు డిఎస్సీ నోటిఫికేషన్‌పై మొదటి సంతకం చేశారు. గత ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లు మూసి వేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చాక 100రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 178 అన్న క్యాంటీన్లు ప్రారంభించింది. హుద్‌హుద్ తుపాన్ బాధితులకూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇళ్లు నిర్మించామని అన్నారు.

## 28న కాలినడకన తిరుమలకు జగన్

అమరావతి: వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఈనెల 28న తిరుమలకు కాలినడకన వెళ్లనున్నారు. లడ్డూ వ్యవహారంలో చంద్రబాబు చేసిన ఆరోపణలతో తిరుమల ఆలయ పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను మంటగలిపారని పేర్కొంటూ వైసీపీ ఆలయాల్లో పూజలకు పిలుపునిచ్చింది. ఈనెల 28న రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో పూజలు చేపట్టాలని వైఎస్ జగన్ ట్విట్టర్ వేదిక ద్వారా పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఆయన తిరుమల వేంకటేశ్వరస్వామి వద్దకు మెట్ల మార్గాన వెళ్లనున్నారు. తిరుమల లడ్డూ పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వైసీపీ పూజలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బుధవారం ఎక్స్ వేదిక ద్వారా వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్దాలాడుతున్నాని దుయ్యబట్టారు. జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.

## రాజకయిూ లబ్ద ఇకోసమే కల్తీ ప్రచారం

**అమరావతి:** తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని మాజీ మంత్రులు, వైసీపీ నాయకులు పేర్ని నాని, కొడాలి నాని ఆరోపించారు. రాజకీయ లబ్ది పొందాలనుకుంటే ఆ వేంకటేశ్వరస్వామి చంద్రబాబును క్షమించడని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా కొడాలి నాని తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గత టీడీపీ , వైసీపీ పాలనలో తిరుమలకు సరఫరా అయిన నెయ్యిలో కల్తీ ఉందని నెయ్యి ట్యాంకర్లను వెనక్కు పంపిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే శ్రీవారి ప్రతిష్టను మంటగలిపేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. లడ్డూపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కల్తీ నెయ్యిని ఎప్పుడూ తిరుమలలో వాడలేదని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధికోసమే జంతువుల కొవ్వు ప్రస్తావన తీసుకొచ్చారని వారు విమర్శించారు. జంతువుల నూనె కలిసిందని ఎవరూ నివేదిక ఇవ్వలేదని తెలిపారు. తిరుమలలో చంద్రబాబు ఎన్నిసార్లు తలనీలాలు సమర్పించారని, ఎన్నిసార్లు కాలినడకన స్వామివారిని దర్శించుకున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు అసలు వేంకటేశ్వరాస్వామి భక్తుడు కాదని ఆరోపించారు. టీడీపీ నాయకులు బరితెగించి వైసీపీ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు.

# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాల్సిందే

**లేకుంటే పార్లమెంట్ వేదికగా యుద్ధం తప్పదు**

**లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ**



**జమ్మూ,:** ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత జమ్మూ కశ్మీరుకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రతిపత్తిని కల్పించని పక్షంలో పార్లమెంట్‌లో ఇండియా కూటమి తన పూర్తి బలాన్ని ప్రదర్శించడమేగాక ఆందోళన చేపడతుందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించారు. బుధవారం నాడిక్కడ పార్టీ అభ్యర్థుల తరఫున ఒక న్నికల ప్రచార సభలో రాహుల్ ప్రసంగిస్తూ 2019లో ఇదివరకటి రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన సమయంలో జమ్మూ కశ్మీరు ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. జమ్మూ కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలన్న తన డిమాండును ఆయన పునరుద్ఘాటిస్తూ రాష్ట్ర హోదాను లాగేసుకుని ఒక రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చడం భారతదేశ చరిత్రలో ఎన్నడూ సంభవించలేదని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర హోదాను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించని పక్షంలో పార్లమెంట్ ఉభయ సభలలో తమ ఇండియా కూటమి పూర్తి బలాన్ని ఉపయోగిస్తుందని, అవసరమైతే రోడ్లపైకి వస్తామని ఆయన హామీ ఇచ్చారు. లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా బయటి వ్యక్తులకు లబ్ది చేకూర్చేందుకే జమ్మూ కశ్మీరు నుంచి రాష్ట్ర హోదాను లాగివేశారని ఆయన ఆరోపించారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఉన్నంత వరకు బయటి వ్యక్తులు లబ్ది పొందుతారని, స్థానికులను పక్కనపెడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. జమ్మూ కశ్మీరును స్థానికులకు బదులుగా బయటి వ్యక్తులు నడిపించాలన్నది కేంద్రంలోని బిజెపి ఆలోచనగా ఆయన అభివర్ణించారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణ మా హక్కు.. మా భవిష్యతు..అది లేకుండా జమ్మూ కశ్మీరు అభివృద్ధి సాధించలేదు అని రాహుల్ తెలిపారు. దేశంలోని మిగిలిన ప్రాంతాలలో చిన్న, మధ్యతరహా వ్యాపారాలపై ఒక క్రమపద్ధతిలో దాడి జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం అంబానీ, అదానీల కోసం పనిచేస్తోందని, వారికి మార్గాన్ని సుగమం చేసేందుకు జిఎస్‌టి, పెద్ద నోట్ల రద్దును ఆయుధాలుగా కేంద్రం ఉపయోగించిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని మేక్ ఇన్ అదానీ కార్యక్రమంగా ఆయన అభివర్ణించారు. ఈ విధానం కింద అన్ని కాంట్రాక్టులను అదానీ కంపెనీకి కట్టబెడుతున్నారని రాహుల్ ఆరోపించారు. జమ్మూ కశీరుకు కేంద్ర స్థానమైన జమ్మూ వెన్నెముకను బిజెపి ప్రభుత్వం, లెఫ్టినెంట్ గవర్నర్ విరగ్గొడుతున్నారని ఆయన ఆరోపించారు.

# ప్రమాణాలు లేని కాలేజీల మూసివేతకు వెనకాడం



**హైదరాబాద్:** నాణ్యతలేని విద్యను బోధించే ఇంజనీరింగ్ కాలేజీల గుర్తింపును రద్దు చేయడంలో వెనకాడబోమని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇంజనీరింగ్ పట్టభద్రులకు సబ్జక్టుపై కనీస పరిజ్ఞానం కూడా లేకుండా పట్టా పుచ్చుకుని వస్తున్నారని అన్నారు. ఇలాంటి వారికి ఉద్యోగాలు దొరకడం లేదని అన్నారు. స్కిల్స్ లేకుండా వస్తున్న విద్యార్థుల కారణంగా వారు ఎక్కడా రాణించలేక పోతున్నారని అన్నారు. అందుకే యువతకు స్కిల్స్ నేర్పే క్రమంలో స్కిల్ వర్సిటీని ప్రారంభించామని అన్నారు. దీనికి మహీంద్రా కంపెనీ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా అధినేతగా ఉంటారని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలన్నదే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్ ప్రారంభించి ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణలో ఉన్న యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. విద్యా బుద్దులు నేర్చిని ఉపాధి అవకాశాలతో పేరు తీసుకురావాల్సిన యువత పక్కదారి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, ఇతర డ్రగ్స్ మత్తులో ఊగుతోందని ఆందోళన చెందారు. డ్రగ్స్ కల్చర్ చాలా ప్రమాదకరంగా మారుతోందన్నారు రేవంత్. ముఖ్యంగా బీటెక్ విద్యార్థులు ఈ డ్రగ్స్ బారిన ఎక్కువ పడుతున్నారని ఇది మరింత ఆందోళనకరమన్నారు. వారు డ్రగ్స్ వాడటమే కాకుండా పెడ్లర్స్‌లా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని పోలీసులు ఎప్పటికప్పుడు పట్టుకొని కౌన్సిలింగ్ ఇవ్వడం చేస్తున్నారని అన్నారు. లా ఇంజినీరింగ్ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడటానికి కాలేజీలు కూడా ఓ కారణమని ఆరోపించారు. విద్యాబోధన సరిగా లేకపోవడం, కాలేజీలో పట్టించుకునే వాళ్లు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి వస్తోందని అన్నారు. అందుకే కచ్చితంగా వీటిపై దృష్టి పెట్టాలని కాలేజీలకు సూచించారు. విద్యాబోధనపై దృష్టి పెట్టకుంటే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. అవసరమైతే కాలేజీ గుర్తింపు కూడా రద్దు చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రభుత్వం తరఫున యువతకు ఎన్ని విధాలుగా సాయం చేయాలో అన్ని విధాలుగా సాయం చేస్తున్నామని వాటిని అందిపుచ్చుకొని ఎదగాలని సీఎం సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూనే ప్రైవేటు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించే ఏర్పాట్లు కూడా చేస్తున్నామని తెలిపారు. ఎలాంటి కోర్సులు చదవాలి ఏ విభాగంలో స్కిల్ డెవలప్‌మెంట్ చేయాలో కూడా పరిశ్రమలతో చర్చిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను గుర్తించి అన్ని శాఖల్లో భర్తీ పక్రియ చేపట్టామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను సీఎం, మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగాల్లో ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా వినూత్న కోర్సుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా స్కిల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పోదు. దీని తీవ్రతను

మా ప్రభుత్వం గుర్తించింది. ఏటా 3లక్షల మంది పట్టాలు తీసుకుని బయటకు వస్తున్నారు. ఉపాధి అవకాశాలపై పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడాం. ఎలాంటి కోర్సులు చదివిన వారు కావాలని వారిని అడుగుతున్నాం. నిరుద్యోగ యువత డిమాండ్-సప్లయ్ సూత్రం గుర్తుంచుకోవాలి. డిగ్రీ చదివేవారు భవిష్యత్తు దిశగా ఆలోచించాలి. కొందరు విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. బ్యాంకులు, బీమా రంగాల్లో ఎక్కువ ఉద్యోగాలు ఉన్నాయి. నాయకుడిగా రాణించాలన్నా నైపుణ్యం ఉండాలి. ఉద్యోగాలు, ఉపాధి లేకుంటే చెడు వ్యసనాల వైపు వెళ్లే ప్రమాదం ఉంది. బీటెక్ చదివిన వారు కూడా డ్రగ్స్ విష వలయంలో చిక్కుకుంటున్నారు. ఈ సమస్య నిర్మూలనకు కార్యక్రమం చేపట్టాం. ప్రభుత్వం ఒక్కటే దీన్ని పరిష్కరించలేదు. అందరూ కలిస్తేనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం. మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలి. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులు జాబ్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు, వసతులు ఉండటం లేదు. కళాశాలలు ఇలాగే కొనసాగితే గుర్తింపు రద్దు చేసేందుకు వెనుకాడం. త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేస్తాం. టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో 30లక్షల మంది నమోదు చేసుకున్నారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా 60లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. డీఎస్సీ, గ్రూప్స్ విభాగాల్లో మరో 35వేల ఉద్యోగాల భర్తీ చేపట్టాం. త్వరలో మరో 35వేల పోస్టులు భర్తీ చేస్తాం. ఎంత చదువుకున్నా నాలెడ్జ్, కమ్యూనికేషన్ ఉంటేనే మంచి ఉద్యోగాలు వస్తాయని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మూసీ సుందరీకరణ పేరుతో కుంభకోణం




**హైదరాబాద్:** మూసీ సుందరీకరణ పేరుతో కుంభకోణం జరుగుతోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. దీని టెండర్లను పాకిస్థాన్ కంపెనీలకు కట్టబెడుతున్నారు. ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీరు మూసీ నదిలోకి వెళ్తోంది. 94 శాతం స్వచ్ఛమైన నీరు వెళ్తున్నప్పుడు మళ్లీ శుద్ధి ఎందుకని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుకు రూ.లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టే అవసరం ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు. తమ హయాంలో హైదరాబాద్‌ను మురికి నీటి రహిత నగరంగా మార్చాలనే గొప్ప లక్ష్యంతో మురుగు శుద్ధి కేంద్రంలను ప్రారంభించామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు.
ఫతేనగర్ మురుగు శుద్ధి కేంద్రంను ఆ పార్టీ నేతలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులతో కలిసి పరిశీలించారు. వీటి నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిస్తోందని విమర్శించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. తమ హయాంలో మొత్తం 31 ఎస్టీపీల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రూ.3,866 కోట్లతో మురుగునీటి శుద్ధి కార్యక్రమం ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మూసీ సుందరీకరణ అంటోందని ఎద్దేవా చేశారు. దీని కోసమే రూ.వేలు, లక్షల కోట్లు అంటే అందరికీ అనుమానం వస్తోందన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క అనేక అబద్దాలు చెప్పారని విమర్శించారు. ఎస్టీపీల పెండింగ్ పనులను ఈ ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరుతో పెద్దలకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం జరుగుతోందని చెప్పారు. మరోవైపు కూకట్‌పల్లి ఎస్టీపీని కేటీఆర్, భారాస నేతలు పరిశీలించనున్నారు.

## కృష్ణయ్య కోసం కాంగ్రెస్, బిజెపిల కర్చీఫ్

హైదరాబాద్: వైకాపా తరఫున రాజ్యసభకు ఎన్నికైన కృష్ణయ్య రాజీనామా చేయడంతో ఇప్పుడు ఆయన చుట్టూ రాజకీయాలు తిరుగుతున్నాయి. తాను కేవలం బిసి ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు రాజీనామా చేసానని కృష్ణయ్య ప్రకటించారు. అయితే ఆయనను కాంగ్రెస్‌లో చేర్చుకోవాలని నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఎంపి మల్లు రవిలు ఆయనను కలసి తమ అభిప్రాయాం చెప్పారు. బీసీ సంఘం నాయకుడు, వైసీపీ తరఫున రాజ్యసభకు ఎన్నికైన ఆర్.కృష్ణయ్య తన పదవికి సోమవారం రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆయన రాజీనామాకు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మంగళవారం ఆమోదం తెలిపారు. ఆర్ కృష్ణయ్యను మోదీ ప్రభుత్వం జాతీయ బీసీ కమిషన్ ఛైర్మన్‌గా నియమించే అవకాశం ఉందంటూ బీజేపీ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. కృష్ణయ్యతో కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి భేటీ అయ్యారు. కృష్ణయ్య నివాసానికి వెళ్లి మరీ కలిశారు. ఆయనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించేందుకు వెళ్లినట్టు సమాచారం. మరి కృష్ణయ్య మనసులో ఏముంది, మల్లు రవి ఏం చర్చించా రన్నది తెలియాల్సి ఉంది. ఆర్.కృష్ణయ్య తదుపరి అడుగు ఆసక్తికరంగా మారింది. ఆయన్ను మోదీ ప్రభుత్వం జాతీయ బీసీ కమిషన్ ఛైర్మన్‌గా నియమించే అవకాశం ఉందని బీజేపీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బీసీల హక్కుల కోసం చేస్తున్న పోరాటంలో భాగంగా కొత్త పార్టీ ఏర్పాటు చేయాలని రెండ్రోజుల కిందట జరిగిన సమావేశంలో పలు బీసీ సంఘాలు ఆయన్ను కోరాయి. అయితే అంతకుముందే బీజేపీ జాతీయ అగ్ర నేతలు ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించినట్లు ప్రచారం జరిగింది. ఆయనకు కీలక పదవి కట్టబెట్టడం ద్వారా తెలంగాణలో బీసీ ఓటుబ్యాంకు మరింత పెంచుకోవచ్చన్న అంచనాల్లో భాగంగా వారు ఆయనతో చర్చించినట్లు చెబుతున్నారు. కృష్ణయ్య జన్మదినం సందర్భంగా ప్రధాని మోదీ, అమిత్ షా స్వయంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇది ఆయన్ను జాతీయ బీసీ కమిషన్ ఛైర్మన్‌గా నియమిస్తారనడానికి సంకేతాలని బీజేపీ వర్గాలు అంటున్నాయి. రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కొనసాగిన విచారణ

**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఆర్థిక స్థోమత, క్రమశిక్షణ వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. అధికారులను ప్రశ్నించింది. కమిషన్ ముందు కాళేశ్వరం కార్పొరేషన్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట అప్పారావు, చీఫ్ అకౌంట్ ఆఫీసర్ పద్మావతి, డైరెక్ట్ ఆఫ్ వర్క్స్ అకౌంట్ చీఫ్ ఫణిభూషణ్ శర్మ బుధవారం హాజరయ్యారు. గతంలో దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధుల సేకరణ, బిల్లుల చెల్లింపు తదితర అంశాలపై ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్.. కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, సిబ్బంది, ఉద్యోగుల జీతాలు, చెల్లింపులపై ఆరా తీశారు. కార్పొరేషన్ ద్వారా రుణాలు తీసుకొని బిల్లులు వెంటనే చెల్లించకుండా బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినట్లు వెంకట అప్పారావు కమిషన్‌కు తెలిపారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ ద్వారా వచ్చిన మొత్తాన్ని కార్పొరేషన్ నిర్వహణ కోసం వాడినట్లు చెప్పారు. కార్పొరేషన్ ట్రేడింగ్ బ్యాలెన్స్ అకౌంట్స్ ప్రతి సంవత్సరం తనిఖీ చేస్తారా? రుణాలు ఎవరి ఆదేశాల మేరకు తీసుకున్నారని కమిషన్ ప్రశ్నించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు, కార్పొరేషన్ బోర్డు ఆమోదం తర్వాత రుణాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. రుణాలు తీసుకున్న తర్వాత కార్పొరేషన్‌కు ఏమైనా ఆస్తులు వచ్చాయా? అని కమిషన్ ప్రశ్నించగా.. ప్రస్తుతం ఎలాంటి ఆదాయం లేదని, ఆస్తులు రాలేదని అధికారులు బదులిచ్చారు. బిల్లుల చెల్లింపుల నిబంధనల ప్రకారమే జరిగాయని చెప్పారు. కాగ్ నివేదిక గురించి అకౌంట్స్ అధికారులను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నలు అడిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు బిల్లుల చెల్లింపు విషయంలో కాగ్ నివేదికతో అంగీకరిస్తారా? అని అడగ్గా..
ఆడిట్ రిపోర్ట్
ఆధారంగా కాగ్ నివేదిక ఇచ్చిందని అధికారులు తెలిపారు. ఆర్థిక స్థోమత, క్రమశిక్షణా వైఫల్యం విషయంలో తాము
స్పందించలేమని చెప్పారు. చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ పద్మావతి కమిషన్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దాటవేశారు. పలు ప్రశ్నలకు తనకు సంబంధం లేదు, తెలియదు, చెప్పలేను అని సమాధానం ఇచ్చారు.




# సైన్స్ దినోత్సవాన్ని విజయవంతం చేయండి.

**- టియు సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్.**

**వేగుచుక్క న్యూస్, బిక్నూర్, సెప్టెంబర్ 25:**



సైన్స్ దినోత్సవం -2024 వేడుకల్లో భాగంగా సౌత్ క్యాంపస్ లో జంతుశాస్త్రం విభాగం, డైరెక్టరేట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, తెలంగాణ రాష్ట్ర స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ల సంయుక్త ఆధ్వర్యంలో 26 న జరిగే సదస్సు ను విజయవంతం చెయ్యాలని సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం సౌత్ క్యాంపస్ లో సదస్సు బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జువాలజీ విభాగం ఆధ్వర్యంలో "జంతు జాల సంరక్షణ - విధాన రూపకల్పన" అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత విభాగ విద్యార్థులు జిల్లాలో ఎక్కడున్నా హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సదస్సు కు ముఖ్య అతిథులుగా ఇన్చార్జి ఉపకులపతి సందీప్ కుమార్ సుల్తానియా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి, ప్రిన్సిపల్ ఆర్ .సుధాకర్ గౌడ్, ఉపన్యాసకులు జువాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా శాస్త్రవేత్త డా.కరుత పాండి, డా. సంధ్య అన్నమనేని, ఉస్మానియా యూనివర్సిటీ, పరిశోధకులు సోమేష్ బెనర్జీ , శివశంకర్ చిన్న లు హాజరవుతారని తెలిపారు. విద్యార్థులకు చాలా ఉపయోగ పడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగ హెడ్ డా. ప్రసన్న శీల, అధ్యాపకులు డా. యాళాద్రి, డా. సునీల్ కుమార్, పీ.విజయ్ కుమార్, బి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం.



**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, సెప్టెంబర్ 25:**

ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని బుధవారం జిజిహెచ్ ఫార్మసిస్టులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య విభాగంలో ఫార్మసిస్టులది ఒక ముఖ్యమైన పాత్రని, వారి సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమం డాక్టర్ బాల్‌రాజ్, డిప్యూటీ సూపరింటెండెంట్, రఘునాథ్, ఫార్మసీ సూపర్‌వైజర్, ఇతర సిబ్బంధి పాల్గొనారు.

# పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్.

**- పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ మకరంద్.**

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, సెప్టెంబర్ 25:**

స్వచ్ఛత ఈ సేవ ప్రోగ్రాం లో భాగంగా బుధవారం నగరంలోని అంబేద్కర్ భవన్ లో పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ ముఖ్య అతిథిగా హాజరై హెల్త్ క్యాంప్ నూ ప్రారంబించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, కార్మికులు రోజువారీ విధులతో పాటు ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలని అన్నారు. కార్మికుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. హెల్త్ క్యాంప్ లో పాల్గొన్న కార్మికులకు పరీక్షించిన వైద్యులు అవసరమైన మందులు అందించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్స్ తో పాటు, సానిటరీ ఇన్స్పెక్టర్లు నటరాజ్ గౌడ్, మహేష్ కుమార్, ప్రశాంత్ సునీల్ కుమార్, జవాన్లు సిబ్బంది పాల్గొన్నారు.







# చెత్తకుండీలో నవజాత శిశువు.

**- ఐసిడిఎస్ కు అప్పగించిన డాక్టర్ ప్రతిమరాజ్.**



**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, సెప్టెంబర్ 25:**

జిజిహెచ్ లో మతిస్థిమితం లేని ఒక యువతి తన నవజాత శిశువును చెత్తకుండీలో పారవేసింది. దీనిని గుర్తించిన ఆసుపత్రి సిబ్బంది, ఆ శిశువును వైద్యులకు అప్పగించగా సదరు శిశువుకు చికిత్సలను అందించారు. ఆ శిశువుకు స్వతంత్ర అని నామకరణం చేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్, ఐసిడిఎస్ అధికారులకు అప్పగించారు.



# ఘనంగా వైద్య కళాశాల వార్షికోత్సవ వేడుకలు.

**- ప్రారంభించిన మాజీ మంత్రి, ఎంఎల్ఏ సుదర్శన్ రెడ్డి.**







**వేగుచుక్క న్యూస్:నిజామాబాద్**

ప్రభుత్వ వైద్య కళాశాల 11వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా బుధవారం ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు జరిగే వేడుకలకు ఈ సంవత్సరం ఎలీగ్జర్ 24 ఫెస్ట్ గా నామకరణం చేశారు. మొదటి ప్రారంభోత్సవ వేడుకలకు మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజర్ ను లాంచ్ చేసి మెడికల్ స్టాళ్ళను ప్రారంభించారు. ఐదు రోజుల పాటు జరిగే వేడుకలకు సంబంధించిన టీషర్టులను ఆవిష్కరించారు. మెడికల్ కళాశాల స్థాపన కోసం ఆనాడు మంత్రిగా పని చేసిన సుదర్శన్ రెడ్డిని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. శివప్రసాద్, సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు నాగమోహన్, జలగం తిరుపతి, కళాశాల సూపరింటెండెంట్ పెద్దోళ్ళ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# దాడికి పాల్పడిన వారిపై చర్యలు తప్పవు.

**- ఎస్పీ సింధు శర్మ**



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, సెప్టెంబర్ 25:**

పట్టణంలోని జీవధాన్‌స్కూల్, పోలీసులపై దాడి చేసిన వారిపై చర్యలు తప్పవని ఎస్పీ సింధుశర్మ అన్నారు. బుధవారం ఎస్పీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాఠశాల పీఈటీ నాగరాజుపై బీఎన్‌ఎస్, పోక్సో కేసులు నమోదు చేసి రిమాండ్కు తరలించామని తెలిపారు. దర్యాప్తు విషయం లో సైంటిఫికల్ విచారణ చేపట్టి నిందితుడికి కఠినశిక్ష పడేలా చూస్తామన్నారు. మంగళవారం స్కూల్ వద్ద జరిగిన గొడవలో సీఐ చంద్రశేఖర్తో పాటు నలుగురు సిబ్బంది గాయపడ్డారని తెలిపారు. అల్లర్లకు కారణమైన వ్యక్తులను గుర్తిస్తున్నామని చెప్పారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# పేకాట రాణుల అరెస్టు.

**- రూ.15,100 స్వాధీనం.**

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, సెప్టెంబర్ 25:**



నగరంలోని నిలోపర్ ఆసుపత్రి పైన నాలుగో అంతస్తులో పేకాట ఆడుతున్న మహిళలను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని ఒకటొ టౌన్ పరిధిలో గల సరస్వతి నగర్ లోని నీలోఫర్ ఆస్రప్రతి నాలుగో అంతస్థులో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు ఒకటో టౌన్ పోలీసులు బుధవారం రాత్రి రైడ్ చేశారు. గోదాదేవీ ఆధ్వర్యంలో పేకాట ఆడుతున్న గుమ్మల సౌందర్య, ధర్మగడ్డ లత, కళావతి, రాచకొండ గంగలు పేకాట ఆడుతుండగా పట్టుకున్నారు. వారు డబ్బులను పణంగా పెట్టి పేకాట ఆడుతున్నారని వారి వద్ద నుంచి రూ. 15,100 స్వాధీనం చేసుకుని, సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు కమిషనర్ తెలిపారు. పట్టుబడిన మహిళా మణులంతా ప్రముఖ వైద్యుల సతీమణులని తెలిసింది.

# సిఎం సహాయనిధికి కిమ్స్ ఆస్పత్రి కోటి విరాళం

# సిఎం రేవంత్‌తో రచయిత చంద్రబోస్ భేటీ

హైదరాబాద్: ముఖ్యమంత్రి సహాయనిధికి కిమ్స్ ఆస్పత్రి యాజమాన్యం రూ.కోటి విరాళం అందజేసింది. ఈ మేరకు ఆస్పత్రి చైర్మన్ బొల్లినేని సిఎం రేవంత్‌ను కలిసి చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను సిఎం రేవంత్ అబినందించారు. ఇదిలావుంటే సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సినీ గీత రచయిత చంద్రబోస్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు ఆస్కార్ అవార్డు వచ్చిన తరవాత ఆయన సిఎంను కలిసి వివరించారు.



# ధనుష్ మూవీలో అర్జున్‌రెడ్డి భామ

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న వన్ ఆఫ్ ది టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్లలో ఒకడు కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ రీసెంట్‌గా రాయన్‌తో బ్లాక్ బస్టర్‌ను ఖాతాలో వేసుకున్న ధనుష్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో నటిస్తోన్న కుబేర షూటింగ్ దశలో ఉంది. ఇక ప్రస్తుతం ఇడ్లీ కడై టైటిల్‌తో రాబోతున్న సినిమా కూడా చేస్తున్నాడు. కాగాఈ చిత్రంలో అర్జున్ రెడ్డి హీరోయిన్ షాలినీ పాండే కీలక పాత్రలో నటిస్తున్నట్టు తాజా వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. దీనికి సంబంధించి మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదే నిజమైతే లాంగ్ గ్యాప్ తర్వాత ప్రేక్షకుల ముందుకు రాబోతున్న అర్జున్ రెడ్డి భామను ధనుష్ సిల్వర్ స్క్రీన్‌పై ఎలా ప్రజెంట్ చేయబోతున్నాడన్నది ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. జీవీ ప్రకాశ్ కుమార్ ఇప్పటికే 2 పాటలను కంపోజ్ చేయగా.. ప్రస్తుతం పాటల చిత్రీకరణ కొనసాగుతున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం.





# టిక్కెట్ల పెంపు కేవలం పదిరోజులే

## దేవర మూవీ టిక్కెట్ల ధరలప హైకోర్టు




టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'దేవర' కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా టికెట్ల ధరల పెంపునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ కీలక తీర్పును వెలువరించింది. ఈ సినిమా టికెట్ల పెంపునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ.. 14 రోజుల వరకు ఉన్న అనుమతిని 10రోజులకే పరిమితం చేస్తూ ఆదేశాలిచ్చింది. టికెట్ ధరల పెంపుదల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిల్ ను విచారించిన కోర్టు పిటీషనర్ వాదనతో ఏకీభవించింది. ఈ సినిమా కోసం టికెట్ల ధరల పెంచాలని దేవర మూవీ టీమ్ ప్రభుత్వాన్ని కోరగా.. దీనికి అనుమతినిస్తూ.. మల్టీప్లెక్స్ థియేటర్లలో ఒక్కో టికెట్‌పై అదనంగా రూ.135 పెంచుకునేందుకు అలాగే సింగిల్ స్క్రీన్‌లలో బాల్కనీ టికెట్‌పై అదనంగా రూ.110, లోయర్ క్లాస్ టికెట్‌పై రూ.60 అధికం చేసేందుకు అనుమతి ఇచ్చింది. రెండు వారాల వరకు టికెట్లపై అదనపు ధరలు ఉంచుకోవచ్చంటూ ఏపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది. అయితే ఈ జీవోను సవాలు చేస్తూ.. హైకోర్టులో పిటిషన్ ధాఖలు కాగా.. ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం 14 రోజుల వరకు అనుమతిని 10రోజులకే పరిమితం చేస్తూ తీర్పు వెలువరించింది.



## డ్రగ్స్ రహిత సమాజాం కోసం.. ఎన్టీఆర్ లఘుచిత్రం విడుదల

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా థియేటర్లలో విడుదలకు రెడీగా ఉన్న సినిమాలకు సంబంధించి టికెట్ రేట్లు పెంచుకునేందుకు సర్కార్ దగ్గరికి వచ్చే ప్రొడ్యూసర్స్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొన్ని షరతులు విధించిన విషయం తెలిసిందే. దీని ప్రకారం ఇకపై ప్రతి సినిమాకు ముందు సైబర్ క్రైమ్, డ్రగ్స్ పై అవగాహన కల్పించేలా వీడియోలు చేయాలనే షరతు పెట్టారు. ఈక్రమంలో మరో రెండు రోజుల్లో జూ. ఎన్టీఆర్ దేవర సినిమా విడుదవుతున్న క్రమంలో టికెట్ రేట్ల పెంపుదల కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రత్యేక అనుమతులు ఇవ్వడం, జీవోలు కూడా జారీ చేశారు. ఈ నేపథ్యంలో డ్రగ్స్ రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వానికి మద్దతుగా జూనియర్ ఎన్టీఆర్ పిలుపునిచ్చారు. ఎంతో మంది యువత డ్రగ్స్‌కు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఓ వీడియోను రిలీజ్ చేశాడు. ఇప్పుడు ఈ వీడియో సోషల్‌మీడియాలో బాగా చక్కర్లు కొడుతుంది.

# విశ్వం ఇద్దరికీ పరీక్షే

స్టార్ గోపీచంద్ , దర్శకుడు శ్రీను వైట్ల కలయికలో తెరకెక్కుతున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ సినిమా 'విశ్వం' ఇటీవల విడుదలైన టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సినిమాపై అంచనాలు మరింత పెంచింది. ఈ భారీ బడ్జెట్ మూవీని దోనేపూడి చక్రపాణి సమర్పణలో చిత్రాలయం స్టూడియోస్, పీపుల్ మీడియా పతాకాలపై వేణు దోనేపూడి, టీజీ విశ్వ ప్రసాద్ ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇందులో రెండో పాటను తాజాగా విడుదల చేశారు. గోపీచంద్ సరసన కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'విశ్వం'లో ఫస్ట్ సింగిల్ 'మొరాకో మగువకు' అనే పాట చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో అదరగొట్టింది. రీసెంట్ గా ఫస్ట్ సింగిల్ తో మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలు పెట్టిన 'విశ్వం' టీం మంగళవారం ఈ సినిమాలోని సెకండ్ సాంగ్ ను రిలీజ్ చేసింది. 'మొండి తల్లి పిల్ల నువ్వు' అనే ఈ పాట మదర్ ఎమోషన్ తో అద్భుతంగా ఉంది. ఈ హార్ట్ టచింగ్ సాంగ్ ను మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ కంపోజ్ చేశారు. సినిమాలో ఉన్న లిరిక్స్ కూడా నెక్స్ట్ లెవెల్ అనేలా ఉన్నాయి. శ్రీ హర్ష ఈమణి ఈ పాటకు లిరిక్స్ రాశారు. ఇక సాహితి చాగంటి వాయిస్ ఈ పాటకు మరో హైలెట్ అని చెప్పొచ్చు.
ఇక తాజాగా రిలీజ్ అయిన 'మొండి తల్లి పిల్ల నువ్వు' అనే ఈ పాట మదర్ డాటర్ సెంటిమెంట్ తో వచ్చింది. సాంగ్ సినిమాలోని ఎమోషనల్ డెప్త్ ని తెలియజేసే విధంగా బాండింగ్ ని మాత్రం ఈ పాటలో రివీల్ కాకుండా జాగ్రత్త పడ్డారు మేకర్స్. కానీ సాంగ్ విన్నాక ఇద్దరి మధ్య ఉండే ఎమోషన్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. గోపీచంద్ గత కొంతకాలంగా వరుస డిజాస్టర్ లను తన ఖాతాలో వేసుకుంటున్న విషయం తెలిసిందే. ఇక శ్రీను వైట్ల చివరి సినిమా ఏంటో కూడా ఎవ్వరికీ గుర్తులేదు. ఇప్పుడు వీళ్ళిద్దరి కాంబినేషన్లో వస్తున్న ఫస్ట్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'విశ్వం'. టీజర్ తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా అక్టోబర్ 11న గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. మరి ఈ మూవీతోనైనా వీరిద్దరి ఖాతాలో హిట్ పడుతుందేమో చూడాలి.



# మహేశ్‌బాబు గెటప్‌ను రాజమౌళి పట్టించుకోలేదా ?



ఆర్ఆర్ఆర్ తరువాత రాజమౌళి, హీరో మహేష్‌బాబుతో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఎప్పట్నుంచో ఈ కాంబినేషన్‌లో సినిమా కోసం ఎదురుచూస్తున్నారు మహేష్ అభిమానులు. ఎట్టకేలకు వారి కోరిక త్వరలోనే తీరబోతుంది. ఈ ఇద్దరి కలయికలో రూపొందనున్న చిత్రం 2025, జనవరిలో సెట్స్ మీదకు వెళ్లనుంది. ప్రస్తుతం రాజమౌళి ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్‌లో వున్నారు. మహేష్ కూడా రాజమౌళి చిత్రంలో కనిపించబోయే మేకోవర్ పనిలో వున్నాడు. ఈ చిత్రంలో ఈ సూపర్‌స్టార్ గుబురు గడ్డం, లాంగ్‌హెయిర్‌తో కనిపించబోతున్నాడు. ఇటీవల పలు వేడుకల్లో మహేష్ ఇదే లుక్‌లో మీడియాలో కనిపించిన సంగతి తెలిసిందే. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రిని కలిసిన మహేష్‌ను ఆలుక్‌లో చూసి ఆయన ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. రాజమౌళి సినిమాలో తమ హీరో లుక్ అదిరిపోయింది అంటూ సంబరాలు చేసుకున్నారు. అయితే సాధారణంగా రాజమౌళి సినిమాల్లో హీరోలు మేకోవర్‌లో వున్నప్పుడు, అనుకోకుండా బయటి వెళ్లాల్సి వచ్చిన వాళ్ల మేకోవర్‌ను కనిపించడకుండా జాగ్రత్తపడేవారు.
వీలున్నంత వరకు ఆ సినిమా ఫస్ట్‌లుక్‌ను రివీల్ చేసే వరకు పబ్లిక్ వేడుకల్లో కనబడకుండా వుండే వారు. ఇందుకు దర్శకుడు రాజమౌళి కూడా ఒప్పుకునేవారు కాదు. ప్రభాస్, ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లు రాజమౌళి సినిమా నిబంధనలు పాటించనవారే.అయితే మహేష్‌బాబుకు మాత్రం ఈ విషయంలో రాజమౌళి ఎలాంటి షరతులు విధించలేదని సమాచారం. మహేష్ ప్రస్తుతం రాజమౌళి సినిమా మేకోవర్‌లో వున్నా తరచుగా ఫంక్షన్‌ల్లో పాల్గొంటూ, పబ్లిక్‌లో కనిపిస్తూ లాంగ్‌హెయిర్, గుబురు గడ్డంతో ఫోటోలు కూడా ఇస్తున్నారు. అయితే హీరో మేకోవర్‌లో ఇది ప్రారంభం మాత్రమేనని, ఇంకా రాజమౌళికి కావాల్సిన మేకోవర్‌లో మహేష్ రావడానికి ఇంకాస్త సమయం పడుతుందని అంటున్నారు రాజమౌళి సన్నిహితులు.

## దేవర మూవీ కోసం ఫ్యాన్స్ ఎదురుచూపు

సుమారు ఆరేండ్ల తర్వాత జూ. ఎన్టీఆర్ దేవరతో ప్రేక్షకుల ముందుకు వస్తుండడంతో ఈ సినిమా కోసం ఫ్యాన్స్ వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ మూవీ ఇటీవల ప్రతి విషయంలో హాట్ టాపిక్‌గా మారుతున్న విషయం తెలిసిందే. ప్రారంభం నుంచి నెగిటివిటీనే ఎక్కువగా తెచ్చుకున్న ఈ సినిమా.. ట్రైలర్ విడుదలయ్యాక మరింతగా చర్చలకు దారి తీసింది. ఆపై ఇటీవల ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా రద్దవడంతో దేవర సినిమాకు ఏదీ కలిసి రావడం లేదని అంతా అనుకున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ అలాంటి వార్తలన్నింటికి చెక్ పెడుతోంది. అనూహ్యంగా దేవర ఓవర్‌సీస్ బుకింగ్స్ సినీ వర్గాలలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఓ వైపు రెండు తెలుగు రాష్ట్రాల్లో దేవర టికెట్ రేట్లు పెంచుకునే వెసులుబాటు, ప్రీమియర్ షోస్‌లకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రత్యేకమైన అనుమతులు రావడంతో దేవర టీం మంచి జోరులో ఉంది. ఈ క్రమంలో తాజాగా సినిమా ఓవర్సీస్ అడ్వాన్స్ బుకింగ్స్ కూడా రికార్డులు తిరగరాస్తుండడంతో అభిమానులు సంబురాలు చేసుకుంటున్నారు. ఇకపోతే రెండు తెలుగు రాష్ట్రాలలో మాత్రం దేవర సినిమా టికెట్ల అడ్వాన్స్ బుకింగ్స్ విషయంలో సోషల్ మీడియాలో పెద్ద రచ్చే జరుగుతుంది. కొంతమంది బుకింగ్స్ బాగా ఉన్నాయని, అల్రెడీ హౌస్‌ఫుల్స్ అయ్యాయని బుక్ మైషోలో రెండు రోజుల్లో టికెట్లు అమ్ముడై కల్కి బుకింగ్స్‌ను దాటి పోయాయని అంటుండగా.. మరికొంతమందేమో అసలు టికెట్లు తెగట్లేవని, థియేటర్లు ఖాళీగా ఉన్నాయంటూ స్క్రీన్ షాట్లతో పోస్టులు పెడుతూ నెటిజన్ల బుర్రలు పాడయ్యేలా చేస్తున్నారు. వీటిలో ఏది నిజమో ఏది అబద్దమో తెలియక ఫ్యాన్స్, సినీ లవర్స్ తలలు పట్టుకుంటున్నారు. అయినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం దేవర ఫీవర్ మొదలైంది.